బాల కార్మికులకు విముక్తి

- జిల్లాలో ఆపరేషన్ స్మైల్-10 సక్సెస్
- 15మంది బాల కార్మికుల గుర్తింపు

సిరిసిల్ల పట్టణ శివారులో బాలకార్మికులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఆపరేషన్ స్మైల్ బృందం (ఫైల్)

ఇంటి నుంచి తప్పిపోయి, అయినవారికి దూరమైన అనాథలు, వివిధ పరిశ్రమల్లో వెట్టిచాకిరీ చేస్తున్న బాలకార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. స్వచ్ఛంద సంస్థలు, చైల్డ్‌లైన్-1098, ఐసీడీఎస్, పోలీస్, కార్మిక, మహిళా శిశుసంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బాల కార్మికులను గుర్తిస్తున్నది. బస్టాండ్, రైల్వేస్టేషన్లు, రద్దీ ప్రదేశాలు, హోటళ్లు, పరిశ్రమలు, ఇటుకబట్టీల వద్ద చిన్నారుల వివరాలు సేకరిస్తున్నది. ఆపరేషన్ స్మైల్-10 కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 15మంది బాల కార్మికులను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చింది.

– సిరిసిల్ల, ఫిబ్రవరి 11

దుర్భర జీవితం గడుపుతున్న చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు చిందించేందుకు అధికారులు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 18ఏళ్ల లోపు చిన్నారులను గుర్తించే ఈ ప్రక్రియ దేశవ్యాప్తంగా అమలవుతుండగా, రాష్ట్రంలో 1 జనవరి 2015న ప్రారంభమైంది. ఏటా జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కా న్ నిర్వహించి బాలబాలికలను విముక్తుల్ని చేస్తున్నారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా వెట్టిచాకిరీ, భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. గుర్తించిన బాలబాలికలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారు. చదువు మానేసిన వారిని ప్రభుత్వ హాస్టళ్లల్లో చేర్పిస్తున్నారు. జిల్లాలో జనవరి 2024లో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్‌లో మొత్తం 15 మంది బాలబాలికలను గుర్తించగా, అందులో 14మంది బాలురు, ఒక బాలికను అధికారులు గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు వారి తల్లిదండ్రులు, సంరక్షకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పిల్లల రక్షణ, సంరక్షణ కోసం జాతీయ స్థాయిలో ఉచిత చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 ఏర్పాటు చేశారు.

ఏటా ఆపరేషన్ స్మైల్

జిల్లాలో ఏటా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రెస్క్యూ టీం ద్వారా జనవరిలో నిర్వహించిన సర్వేలో 15మంది బాలబాలికలను గుర్తించాం. వారికి కౌన్సెలింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించాం. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, బాలరక్షక్ వాహనాలను సమస్యలతో ఉన్న బాలబాలికలు వినియోగించుకోవాలి. బడీడు పిల్లలు పనిలో కనిపిస్తే అధికారులకు సమాచారం అందివ్వాలి.

- లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమశాఖ అధికారి

బాధిత కుటుంబానికి భరోసా

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 11: పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన మామిడాల రమేశ్ ఇంట్లో ఇటీవల అగ్ని ప్రమాదం జరుగగా, సామగ్రి కాలిపోయింది. ఈ క్రమంలో ఆదివారం బాధిత కుటుంబాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. రూ.8వేలు, 25కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్ వెల్దండి దేవదాస్, నాయకులు బొల్లి రామ్మోహన్, గాజుల బాలయ్య, వెంగళ శ్రీనివాస్, మేరుగు శేఖర్, సామల శ్రీనివాస్, గోనె రాజేశ్, జిందం దేవదాస్, తదితరులు ఉన్నారు. అలాగే మామిడాల రమేశ్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ పరామర్శించి, క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు సబ్బని హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యానికి హాజరు

రుద్రంగి: శుభకార్యానికి హాజరైన విప్ ఆది శ్రీనివాస్, నాయకులు

కోనరావుపేట/రుద్రంగి, ఫిబ్రవరి 11: కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరు తండాలో ఇస్లావత్ రవి, సుద్దాలలో కాంగ్రెస్ సీనియర్ నేత కచ్చకాయల ఎల్లయ్య నూతన గృహప్రవేశం చేయగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నాయకులు బాల్‌రెడ్డి, రుక్మిణి ఉన్నారు.

- రుద్రంగి మండల కేంద్రంలో పూదరి మహిపాల్, అల్లూరి రవి నూతన గృహ ప్రవేశాలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై శుభాకంక్షలు తెలిపారు. ఇక్కడ నాయకులు తర్రె మనోహర్, సామ మోహన్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, ఇప్ప మహేశ్, సనుగుల గంగాధర్, తదితరులు ఉన్నారు.

పోచమ్మకు ఘనంగా చలిబోనాలు

మండల కేంద్రంతోపాటు మానాలలో ఆదివారం మహిళలు పోచమ్మకు చలిబోనాలు సమర్పించారు. ఇంటికో బోనంతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. బహుళ పుష్య అమావాస్య తర్వాత వచ్చే బుధ, ఆదివారాల్లో చలి బోనాలు తీయడం ఆనవాయితీ అని గ్రామస్తులు పేర్కొన్నారు. పాడి, పశు సంపదతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

రుద్రంగి, ఫిబ్రవరి 11

రుద్రంగిలో బోనాలు సమర్పిస్తున్న మహిళలు, చిన్నారులు

సిరిసిల్ల రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు రాజన్న, నాయకులు



ముస్తాబాద్: కార్యకర్తలకు సూచనలు చేస్తున్న ఎంపీపీ శరత్‌రావు, నాయకులు

'చలో నల్లగొండ'ను సక్సెస్ చేద్దాం

గంభీరావుపేట: గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియామకమైన కొండూరి రవీందర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

గంభీరావుపేట/సిరిసిల్ల రూరల్/ ముస్తాబాద్, ఫిబ్రవరి 11: కృష్ణా నది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో నిర్వహించే చలో నల్లగొండ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేద్దామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో సమావేశమై, సభ విజయవంతంపై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సారథ్యంలో ఈ నెల 13న నిర్వహించే చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, బ్యాం కర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ గవర్నింగ్ సభ్యుడిగా ఎన్నికైన నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావును మండల నాయకులు సన్మానించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సింగిల్‌విండో జిల్లా సభ్యులు భూపతి సురేందర్, నాయకులు దయాకర్ రావు, గంధ్యాడపు రాజు, రాజేందర్, గోగు లింగంయాదవ్, వహీద్, శేఖర్‌గౌడ్, అనిల్, గౌసొద్దీన్, ఎగదండి స్వామి, రమేశ్, నర్సింగ రావు, పాపారావు, రాజు ఉన్నారు.

- తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆదివారం సమావేశమయ్యారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పడిగెల రాజు, కోడి అంతయ్య, మాట్ల మధు, వల కొండ వేణుగోపాల్‌రావు, ఈసరి ఉమరాజు, మీరాల భాస్కర్ యాదవ్, ఏసీరెడ్డి రాంరెడ్డి, ములిగే దుర్గాప్రసాద్, బండి దేవేందర్, సింగిరెడ్డి ముత్యంరెడ్డి, ఆత్మకూరి చంటి, బల్లెపు సిద్ధన్న, నక్క కొమురయ్య, సురభి నవీన్ రావు, మోతె మహేశ్, గుగ్గిళ్ల ఆంజనేయులు, బాల్‌రెడ్డి, పరశురాములు పాల్గొన్నారు.

- ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఎంపీపీ జనగామ శరత్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి సమావేశమయ్యారు. నల్లగొండలో ఈ నెల 13న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని సూచించారు.

భార్య కాపురానికి రావట్లేదని..

- భర్త ఆత్మహత్యాయత్నం

బోయినపల్లి, ఫిబ్రవరి 11: భార్య కాపురానికి రావట్లేదని భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రామన్నపేటలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలం ముస్కానిపేటకు చెందిన కళాధర్‌రెడ్డికి వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన శ్వేతతో రెండేండ్ల క్రితం వివాహమైంది. ఏడాది పాటు వీరి కాపురం సాజావుగా జరుగగా, తర్వాత ఇద్దరి మధ్య మనస్పార్థాలు వచ్చాయి. దీంతో శ్వేత తన అమ్మమ్మగారి స్వగ్రామమైన రామన్నపేటలో ఉంటున్నది. ఈ క్రమంలో కళాధర్ రెడ్డి ఆదివారం రామన్నపేటకు వెళ్లాడు. శ్వేత కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. బ్లేడ్‌తో గొంతుకోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు వెంటనే వేములవాడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లగా, ప్రాణాపాయం తప్పింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'గురుకులం' ఎంట్రెన్స్ రాసివస్తుండగా..

- ఆటో ఢీకొని నేరెళ్లలో విద్యార్థినికి గాయాలు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 11: తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని గురుకుల పాఠశాల సమీపంలో ఆటో ఢీకొని విద్యార్థినికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన విద్యార్థిని మానస(10) ఆదివారం గురుకుల ప్రవేశ పరీక్షకు రాసేందుకు తంగళ్లపల్లి మండలం నేరెళ్లకు వచ్చింది. పరీక్ష రాసి తిరిగి వస్తున్న క్రమంలో సిద్దిపేట వైపు వెళ్తున్న ఆటో ఆ విద్యార్థినిని ఢీకొట్టింది. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- లక్ష నగదు, బంగారం అపహరణ

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 11: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన శనివారం రాత్రి వేములవాడ మండలం ఆరెపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నడిగోట్ల శ్రీనివాస్ దుబాయికి వెళ్లగా, అతడి భార్యా పిల్లలు ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూలేరని తెలుసుకున్న దుండగులు తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. లక్ష రూపాయల నగదు, బంగారు ఉంగరాలు ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు మంజుల ఠాణాలో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

ఎస్ఆర్ఆర్ గ్రాండ్ హోటల్ ప్రారంభం

ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ప్రసాదం అందజేస్తున్న తోట రామ్‌కుమార్

వేములవాడ, ఫిబ్రవరి11: వేములవాడ పట్టణంలో ఆదివారం ఎస్ఆర్ఆర్ గ్రాండ్ హోటల్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాయకులు చీటి నర్సింగరావు, నామాల లక్ష్మీరాజం, రామతీర్థపు రాజు, యాచమనేని శ్రీనివాస్‌రావు, గోపు బాలరాజు, తీగల వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. అధునాతన హంగులతో హోటల్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను వారు అభినందించారు. ఇక్కడ హోటల్ యజమాని తోట రామ్‌కుమార్, నిర్వాహకులు మొట్టల మహేశ్‌కుమార్ ఉన్నారు.

దివ్యాంగులను కాంగ్రెస్ విస్మరించింది

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 11: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దివ్యాంగులను విస్మరించిందని దివ్యాంగ సమితి జిల్లా నాయకుడు దొంతినేని చంద్రారావు ఆదివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు రూ.6వేల పింఛన్ ఇస్తామని చెప్పి, బడ్జెట్‌లో ప్రస్తావన నిధులు కేటాయించకపోవడం సరికాదన్నారు. దివ్యాంగులకు అధిక మొత్తంలో బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, వెంటనే రూ.6వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

క్రీడాకారులతో జడ్పీచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 11: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. జడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు తన తండ్రి స్మారకార్థం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. క్రీడలతో పోటీతత్వం పెరుగుతుందని, పోటీల్లో గెలుపొటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఇక్కడ ఎంపీటీసీలు పందిళ్ల నాగరాణి, ఎలగందుల అనసూయ, ఎన్ఆర్ఐ రాధారపు సత్యం, ఎస్ఐ రమాకాంత్, తదితరులు ఉన్నారు.

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

- జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 11: ప్రభుత్వం వెంటనే ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు డిమాండ్ చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన మహాసభకు జిల్లా వడ్డెర సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇక్కడ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు దండుగుల తిరుపతి, రాష్ట్ర నాయకుడు పిట్ల వెంకటేశం, గౌరవాధ్యక్షుడు కొమ్మురాజుల ఐలయ్య, దారంగుల ఎల్లయ్య, సల్లంగుల బాలకృష్ణ, వేముల రాములు, తమ్మిశెట్టి చందు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో చేర్చాలి

వడ్డెర కులస్తులను బీసీ నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపాలని రాష్ట్ర వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దండ్ల వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డెర సామాజికవర్గ విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలన్నారు. వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు మృతి చెందితే బాధిత కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఇక్కడ యాపకాయల సంతోష్, శివరాత్రి ఐలయ్య, బోధన్ రమేశ్, సూర్యప్రశాంత్, తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు దండ్ల వంశీకృష్ణ

విద్యా కమిషన్ ప్రకటించాలి

సిరిసిల్ల, ఫిబ్రవరి 11: విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. ప్రతి మండలానికి తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రస్తుతం విద్యారంగానికి కేటాయించిన ₹21,389 కోట్లు సరిపోవన్నారు. 65ఐటీఐలను నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రాలుగా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

అంబులెన్స్‌లో ప్రసవం

చందుర్తి, ఫిబ్రవరి 11: బిహార్‌కు చెందిన సంచల బండపల్లిలోని ఇటుకబట్టీల్లో పని చేస్తున్నది. ఈ క్రమంలో ఆదివారం ఆమెకు పురిటినొప్పులు రావడంతో స్థానిక ఆశ కార్యకర్త 108 అంబులెన్స్‌కి సమాచారం ఇచ్చారు. గర్భిణిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా, నొప్పులు తీవ్రం కావడంతో సిబ్బంది మార్గంమధ్యలోనే పురుడు పోయగా, పండంటి మగబిడ్డకు సంచల జన్మనిచ్చింది. తర్వాత తల్లీబిడ్డలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సిబ్బంది విక్రం బాబు, ఆశ కార్యకర్తను వైద్యాధికారి సంపత్ అభినందించారు.

నేడు మార్కండేయ జయంతి వేడుకలు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 11: తంగళ్లపల్లి మండల కేంద్రంలో శ్రీ శివలింగ భక్త మార్కండేయస్వామి ఆలయంలో సోమవారం మార్కండేయ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రాపెల్లి ఆనందం పేర్కొన్నారు. సోమవారం ఉదయం 5 గంటలకు మార్కండేశ్వరుడికి సుప్రభాత సేవ, నిత్య పూజ, తర్వాత ధ్వజారోహణం, ఉదయం 9 గంటలకు మానేరు తీరం నుంచి నదీ జలాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, స్వామివారికి శతకుంభాభిషేకం నిర్వహిస్తామని చెప్పారు. మధ్యాహ్నం వేళలో భక్తులకు అన్నదానం ఉంటుందని చెప్పారు. సాయంత్రం వేళలో స్వామివారం శోభాయాత్రను కనులపండువగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌పై విశ్వాసం పోయింది

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

చందుర్తి: మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ సంజయ్‌కుమార్

చందుర్తి/ రుద్రంగి, ఫిబ్రవరి 11: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసి ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంపోయిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఆదివారం రెండో రోజు ఆయన రుద్రంగి, చందుర్తి మండలాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో తాము ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ నెల చివరి వారం లేదా, మార్చి నెల మొదటివారంలో ఎన్నికల షెడ్యూల్ వస్తుందని, దానిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ హామీలను కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ, నియోజకవర్గ ఇన్‌చార్జి వికాస్‌రావు, ఎమ్మెల్యే సూర్యనారాయణ ఉన్నారు.

ఘనంగా అగ్నిగుండ ప్రవేశ యజ్ఞం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 11: వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యాన్నసత్రంలో ఆదివారం వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి అగ్నిగుండ ప్రవేశ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణులు ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞం అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. ఇక్కడ సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, కోశాధికారి కట్కం కిషన్, సత్రం మేనేజర్ శ్రీనివాస్ ఉన్నారు.

భక్తజన శోభితం.. రాజన్న క్షేత్రం

ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 11: వేములవాడ కిక్కిరిసింది. మేడారం జాతర సమీపిస్తుండడంతో ఇక్కడ దర్శించుకోవడం ఆనవాయి తీగా వస్తుండగా, రాజన్న క్షేత్రం ఆదివారం భక్తులతో నిండిపో యింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండాల్సి వచ్చింది. కాగా, స్వామివారిని సుమారు 50వేల మంది దర్శించుకున్నారని, వివిధ ఆర్జిత సేవల ద్వారా ఆలయానికి రూ.26లక్షలు సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కాగా, స్వామివారిని జబర్దస్త్ ఫేమ్ నరేశ్ దర్శించుకున్నారు. ఈవో కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఏఈవో శ్రీనివాస్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

వృద్ధురాలిని నమ్మించి బంగారం చోరీ

వేములవాడ, ఫిబ్రవరి 11: ''అమ్మా మీ గది పక్కనే మేం ఉంటున్నాం.. తీసుకెళ్తా'' అంటూ ఒంటరిగా వెళ్తున్న ఓ వృద్ధ భక్తురాలిని ఆగంతకుడు తన బైక్‌పై ఎక్కించుకున్నాడు. నిర్మాణుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమె మెడలోని మూడున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. దీంతో ఆ వృద్ధురాలు పోలీసులను ఆశ్రయించింది. వేములవాడ పట్టణంలో ఆదివారం ఉదయం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వరంగల్ జిల్లాకు చెందిన రామక్క (70) రాజన్న దర్శనానికి వచ్చింది. దర్శనం తర్వాత జాతర గ్రౌండ్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా ఆమెను గమనించిన ఓ ఆగంతకుడు బైక్‌పై వచ్చి 'అమ్మా మీ గది పక్కనే మేం ఉంటున్నాం' అంటూ ఆమెను బైక్‌పై ఎక్కించుకున్నాడు. అక్కడి నుంచి జగిత్యాల బస్ స్టాండ్ వైపు తీసుకెళ్లి దాదాపు మూడున్నర తులాల బంగారు గొలుసుని లాక్కొని పరారయ్యాడు. దీంతో లబోదిబోమన్న రామక్క వెంటనే స్థానికుల సహకారంతో వేములవాడ పోలీసులను ఆశ్రయించింది. పట్టణ సీఐ కరుణాకర్ సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని, ఎవరికైనా తెలిసి ఉంటే సమాచారం అందించాలని ఆయన కోరారు.